NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2013

# TELUGU FIRST ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours | 80 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of  pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.

---

IEB Copyright © 2013

1. ఏ భాగము

ఈ క్రింది ఇచ్చిన కథను చదివి అర్థంగ్రహించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

## పిసినారి ధనయ్య

బాలాపురం గ్రామంలో ధనయ్య అనే పిసినారి ఉండేవాడు. అతడు నేతి వ్యాపారం చేసేవాడు. అందరితో బాగా మాట్లాడేవాడు. అలా తన వ్యాపారాన్ని పెంచుకున్నాడు. వ్యాపారం పెరిగే కొద్దీ ధనయ్యకు దురాశ పెరిగింది. నేయి కల్తీ చేసి అమ్మడం మొదలుపెట్టాడు. బాగా సంపాదించాడు.

రాజయ్య ఆ ఊరిపెద్ద. అతని ఇంట్లో పెండ్లి. ఆరు డబ్బాల నెయ్యి కావాలని రాజయ్య ధనయ్యను అడిగాడు. ధనయ్య ఆయన ఇంటికి కూడ కల్తీ నెయ్యి పంపాడు. ఆ నేతి వంటకాలు తిన్న వారందరికీ వాంతులయ్యాయి.
అది తెలుసుకొన్న రాజయ్య కోపంతో ధనయ్యను పిలిపించి పంచాయితీ పెట్టాడు.



పంచాయితీలో ధనయ్యపై విచారణ జరిగింది. ధనయ్య దోషి అని తేలింది. అతనికి మూడు శిక్షలు సూచించారు. ఏదైనా ఒకదానిని ఎన్నుకోమన్నారు. వెయ్యిరూపాయలు జరిమానా చెల్లించమన్నారు.

అమ్మో రూపాయలా!

చెల్లించనన్నాడు.

నూరు కొరడాదెబ్బలు

IEB Copyright © 2013

తినమన్నారు. చేతకాదన్నాడు. కల్తీనేయి ఒక కిలో తాగమన్నారు. ఇది లాభసాటిగా ఉన్నదని సరేనన్నాడు.

నెయ్యి తాగడం మొదలు పెట్టి పూర్తిగా తాగలేక పోయాడు. సరే నూరు కొరడా దెబ్బలు తింటానన్నాడు. యాభై దెబ్బల వరకు ఓర్చుకున్నాడు. ఆపై తట్టుకోలేక పోయాడు. చివరకు వెయ్యిరూపాయలు జరిమానా కూడా చెల్లించాడు.

దురాశ వల్ల పిసినారి ధనయ్య అన్ని శిక్షలూ అనుభవించాడు.



# ప్రశ్నలు

1.1 **కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి, రాయండి :**

1.1.1 ధనయ్య ధనవంతుడు కావాలని ఏం చేశాడు ? (3)

1.1.2 రాజయ్య కోపానికి కారణం ఏమిటి ? (3)

1.1.3 ధనయ్య ఏ శిక్ష సులభం అనుకున్నాడు ? ఎందువలన? (4)

1.2 **కింది పదాల్లో అక్షరాలు తారుమారుగా ఉన్నాయి. వాటిని సరిగా రాయండి :**

ఉదా : వేచెపట్టు : వేపచెట్టు

1.2.1 పిరినాసి : (2)

1.2.2 దుశరా : (2)

1.2.3 కొడారౌ : (2)

1.2.4 మానాజరి: (2)

1.3 **కింద కొన్ని పదాలు ఉన్నాయి. వాటితో ఖాళీలను పూరించండి :**

వేయి, నూరు, ఆరుడబ్బాలు, ఒకకిలో, రాజయ్య, అనుభవించాడు, ధనయ్య, వాంతులు, నేతి, దురాశ, కల్తీ, పంచాయితీ

బాలాపురంలో__________ అనే వ్యాపారి ఉండేవాడు. అతడు నేర్పుతో__________ వ్యాపారం చేసేవాడు. వ్యాపారం పెరిగేకొద్ది ధనయ్యకు __________ పెరిగింది. దానితో నేయిని __________ చేసి అమ్మడం మొదలు పెట్టాడు.

ఆ ఊరి పెద్ద __________ అతని ఇంట్లో పెండ్లికిగాను __________ కల్తీనేయి పంపాడు. తిన్న వారందరికి __________ అయ్యాయి. కోపంతో రాజయ్య __________ పెట్టించాడు. పంచాయితీలో ధనయ్యకు __________ రూపాయల జరిమానా లేక __________ కొరడా దెబ్బలు లేక __________ కల్తీనేయి తాగాలని తీర్మానించారు. పాపం ధనయ్య తన పిసినారితనం వలన మూడు శిక్షలూ __________.



(12)
**[30]**

2. వ భాగము

ఈ క్రింది వ్యాసమును చదివి $\frac{1}{4}$ వంతు చిన్నదిగా చేసి మీ సొంత మాటలలో వ్రాయండి.

## మా బడి

నేను ప్రొద్దున లేచెదను. నా పనులన్నియు తొందరగ చేయుదును. బడిగంట కొట్టకముందే బడికి



పోవుదును. గంట మ్రోగుసరికి పిల్లలము అందరము ఒకచోట చేరుదుము. ఉపాధ్యాయులు, పిల్లలు అందరము కలిసి ప్రార్థన చేయుదుము.

IEB Copyright © 2013

భారతమాతకు, గాంధితాతకు నమస్కారము చేయుదుము. ఎవరితరగతులకు వారు పోవుదుము.

పంతులుగారు మాకు పాఠములు చెప్పుదురు. నల్లబల్లపై సుద్దముక్కతో వ్రాయుదురు. మేము మా పలకలపై దానిని చూచివ్రాయుదుము. పలకలు పంతులుగారి బల్లపై పెట్టుదుము. వారు వానిని చూచి తప్పులు దిద్దుదురు.

తరువాత మాకు నోటిలెక్కలుచెప్పెదరు. కూడికలు, తీసివేతలు చేయుదుము. చింతగింజలు లెక్కపెట్టి సంచులలో పోయుదుము.

ఆటగంట కొట్టెదరు. పిల్లలము అందఱము బయటకు వెళ్లుదుము. ఇష్టమువచ్చిన ఆటలు ఆడుకొందుము. గంతులు వేయుదుము. మఱల గంటకొట్టగనే లోపలికి పోవుదుము. పంతులుగారు క్రొత్తప్రశ్నలు వేయుదురు. మేము పలకలపై జవాబులు వ్రాయుదుము.

పదిగంటలకు బడి వదలిపెట్టుదురు. ఇండ్లకుపోయి అక్కయ్యలతో, తమ్ములతో ఆడుకొందుము.

మధ్యాహ్నము రెండు గంటలకు మఱల బడికి పోవుదుము. పంతులుగారు పాటలు, పద్యములు, కథలు చెప్పుదురు. ఎక్కములు చెప్పింతురు. మట్టితో బొమ్మలు చేయింతురు. మా తరగతి పిల్లలము అందఱము ఒక్కచోట ఆడుకొందుము.

**[10]**

IEB Copyright © 2013

## 3. వ భాగము

### వ్యాకరణము

3.1 ఈ క్రింది పేరాను చదివి ఆ పట్టిక పూరించండి :

కాంతమ్మ చాలా తెలివైనది. కొండయ్య బాగా పనిచేసేవాడు. ఒక రోజు అతడు ఒక చెట్టును నరికాడు . బరువైన కొమ్మ అతని కాలిమీద పడింది. కాలు విరిగింది. అతను పని చేయలేకపోయాడు. కాంతమ్మ అడవికి వెళ్లి తీయటి పండ్లు తెచ్చేది. వాళ్లు అవి తింటూ కాలం గడిపేవారు.
పై పేరాను చదివి కింది పట్టిక పూరించండి.

| నామవాచకం | సర్వనామం | విశేషణం | క్రియ |
|---|---|---|---|
| 3.1.1 | 3.1.2 | 3.1.3 | 3.1.4 |
| 3.1.5 | 3.1.6 | 3.1.7 | 3.1.8 |

(8)

3.2 ఈ క్రింది పదములకు బహువచనము వ్రాయండి

3.2.1 చెట్టు – ____________________ (2)

3.2.2 పండు – ____________________ (2)

3.2.3 కొమ్మ – ____________________ (2)

3.3 సరైన క్రియా పదాలతో ఖాళీలను పూరించండి.

3.3.1 నేను నిన్న రాత్రి సినిమా ____________________ (చూచు) (2)

3.3.2 కమల రేపు ముగ్గులు ____________________ (వేయు) (2)

3.3.3 కోయిల మధురంగా ____________________ (పాడు) (2)

IEB Copyright © 2013

3.4 **కింది ఖాళీలను బ్రాకెట్లలోని పదాలలో సరైన దానితో నింపండి :**

3.4.1 తోటలోని ________________ లో కప్పలు ఉన్నాయి. (బావి, భావి) (2)

3.4.2 అతను చిత్ర______________లో నేర్పరి. (కల, కళ) (2)

3.4.3 నీటిపై ________________లో ప్రయాణం చేస్తారు. (నవ, నావ) (2)

3.4.4 శ్రీరాముడు______________లేడిని వెంబడించాడు. (మాయ, మామ) (2)

3.4.5 సహాయపడిన వారికి_____________చెప్పాలి. (కృతఘ్నత, కృతజ్ఞత) (2)

3.4.6 మైదానంలో_____________మంది పిల్లలు ఆడుతున్నారు. (పంది, పది) (2)

3.5 కింది ఇచ్చిన నాలుగు బొమ్మలకు/పటములకు, మేము ఇచ్చిన వాక్యముల నుండి సరియైన జవాబు గుర్తించి వ్రాయండి :

చేప బరువు - మునిగి పోయి

మిత్రులు సహాయం

పెద్ద చేప , గాలం

నది తీరం - చేపలు పట్టు





3.5.1 ____________________ 3.5.2 ____________________





3.5.3 ____________________ 3.5.4 ____________________ (8)

**[40]**

**Total: 80 marks**

IEB Copyright © 2013